




Principal
J.K.Govt. College for Women (A)
NELLORE.

ద్విసహస్ర సభాసింహం బి.వి.నరసింహం

# అభినందన అక్షర చందనం



సంపాదకులు:

డా. ఎస్.ఎల్.వి.ఉమామహేశ్వరరావు

డా. కె.కరుణశ్రీ

## పద్యకళాపరిషత్

నెల్లూరు

Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

# ఇదండీ వరుస...!


| క్రసం. | విషయం | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | కొండ అద్దమందు...! (సంపాదకీయం) | | 4 |
| 2. | అభినందనలు | | 7 |
| 3. | బెజవాడ గోపాలరెడ్డి గారితో బి.వి.ఎన్ అనుబంధం | | 35 |
| 4. | బెగోరె అవార్డు పొందిన ప్రముఖులు | | 37 |
| 5. | అన్నమయ్య గురుపీఠం | - డా॥ మేడసాని మోహన్ | 41 |
| 6. | బెగోరె అవార్డు పొందిన ప్రముఖులు | | 45 |
| 7. | శ్రీమద్రామాయణం యుద్ధకాండ - పరమార్థం | - డా॥ గరికపాటి నరసింహారావు | 51 |
| 8. | ప్రముఖులతో బి.వి.నరసింహం | | 55 |
| 9. | మాతృభక్తి పరాయణుడు మా వరప్రసాదుడు | | 60 |
| 10. | నిత్యావసర వస్తువులు... హాస్యము - సంగీతము | - కె.బి.వరప్రసాద్‌రెడ్డి | 61 |
| 11. | బి.వి.ఎన్ చేసిన సత్కారాలు | | 67 |
| 12. | కాలో గచ్ఛతి ధీమతాం | - సంపాదకులు | 74 |
| 13. | శ్రీ వైష్ణవం - కవిత్రయం | - ఆచార్య గార్లపాటి దామోదరనాయుడు | 75 |
| 14. | బి.వి.ఎన్ అందుకున్న సత్కారాలు | | 81 |
| 15. | అవధానంలో నా అనుభవాలు | - నరాల రామారెడ్డి | 87 |
| 16. | బి.వి.ఎన్ అందుకున్న సత్కారాలు | | 95 |
| 17. | పద్యనాటకం తెలుగువారి సంపద | - 'కళారత్న' గుమ్మడి గోపాలకృష్ణ | 99 |
| 18. | ఆధ్యాత్మిక చింతనలో బి.వి.ఎన్ | | 101 |
| 19. | జానపద సాహిత్యంలో మహిళా జీవనం | - డా॥ ఉప్పల వరలక్ష్మి | 103 |
| 20. | వివిధ రంగాలలో బి.వి.ఎన్ | | 111 |
| 21. | మహాకవి తిక్కన - ఉద్యోగ పర్వము | - మోపూరు వేణుగోపాలయ్య | 115 |
| 22. | తెలుగు పలుకుల మణిహారం మన నరసింహం | - [illegible]చాంద్‌బాషా | 120 |
| 23. | సేవా కార్యక్రమాలలో బి.వి.ఎన్ | | 121 |
| 24. | నాకు తెలిసిన అనంత సహస్రసభాసింహం | [illegible]ద్రప్రసాద్ | 123 |
| 25. | నకులో యక్ష జీవతు! | [illegible]పాదకులు | 126 |
| 26. | "సహస్ర సభాసింహం" బిరుదు ప్రదానోత్సవం | | 127 |
| 27. | బెజవాడ గోపాలరెడ్డి జీవితము - కృషి | - [illegible] వెంకురెడ్డి | 137 |
| 28. | అతి సర్వత్ర...!!! | - సంపాదకులు | 142 |
| 29. | "ద్విసహస్ర సభాసింహం" బిరుదు ప్రదానోత్సవం | | 143 |
| 30. | త్యాగేనైకేన అమృతత్వమానశుః | - విద్వాన్ అగస్త్యరాజు సుబ్బారావు | 151 |
| 31. | అలనాటి చిత్రాలలో బి.వి.ఎన్ | | 156 |
| 32. | భభాభిభీభు.....భూ? | - సంపాదకులు | 160 |
| 33. | కృతి - ప్రకృతి | - డా॥ కరుణశ్రీ | 161 |
| 34. | కుటుంబసభ్యులతో ఆహ్లాదంగా బి.వి.ఎన్ | | 170 |
| 35. | మహాభారతంలో గీతలు | - డా॥ ఎస్.ఎల్.వి.ఉమామహేశ్వరరావు | 171 |
| 36. | బి.వి.ఎన్.కి తోడుగా నిలచిన కొందరు | | 179 |
| 37. | బి.వి.నరసింహం కుటుంబసభ్యుల చిత్రాలు | | 182 |
| 38. | దివిజసభావరు గుండియల్ దిగ్గురనగ.....! | | 184 |


Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.



# కృతి - ప్రకృతి

మనిషికి ప్రకృతితో సన్నిహిత సంబంధం ఉంది. సన్నిహిత సంబంధం ఉండడమే కాదు, మనిషి ప్రకృతిలో ఒక భాగం. చరాచర భౌతిక ప్రపంచంలో భాగమైన పంచభూతాలు, మనుష్యేతర ప్రాణులు, వృక్షజాతులు, పరిసరాలతో కలిసి జీవిస్తున్న మనిషి అందులో భాగమే కాని వేరు కాదు. మనుష్యేతర ప్రపంచానికి, మనిషికి ఉండే ప్రధానమైన భేదం అతనికున్న ప్రత్యేకమైన మెదడు, ఆలోచనా శక్తి, భాష. ఈ కారణాల వల్ల చారిత్రక క్రమంలో తనదంటూ ఒక ప్రత్యేక ప్రపంచాన్ని, నాగరికతను నిర్మించుకోగలిగిన మనిషి తన చుట్టూ ఉండే పరిసరాల నుండి తనను తాను వేరుగా భావించుకోవడం మొదలుపెట్టాడు... భరతుడు "లోకవృత్తానుకరణం నాట్యమే తన్మయాస్మృతం" అనడంలో లోకం అంటే పరిసరాలలో భాగంగానే భావించినట్టుకన్పిస్తుంది. మానవజాతి తొలినాటి సాహిత్యం, పరిసరాల్లో భాగంగానే మనిషిని చూడడం కనిపిస్తుంది. నాగరికత అభివృద్ధి చెందిన కొద్దీ మనిషి తన అస్తిత్వం నుంచి పరిసరాల్ని చూడడం మొదలైంది.

ప్రకృతి అన్న పదాన్ని భిన్నమైన సందర్భాలలో, కాస్త భిన్నమైన అర్థాలలో వాడడం గమనించవచ్చు. కాని స్థూలంగా ఈ అర్థాలకు పరస్పర సంబంధం ఉంది. స్థూలంగా చూస్తే ప్రకృతి అంటే సహజమైనది, స్వభావ సిద్ధమైనది అని అర్థం. ఒక పదార్థంలో ఉండే ఆవశ్యక గుణాన్ని, స్వభావాన్ని ప్రకృతి అన్న




డా॥ కరుణశ్రీ
తెలుగు శాఖాధ్యక్షులు
డి.కె.డబ్ల్యు కళాశాల, నెల్లూరు.
9441540317



మానవజాతి తొలినాటి సాహిత్యం పరిసరాలలో భాగంగానే మనిషిని చూడడం కనిపిస్తుంది. నాగరికత అభివృద్ధి చెందిన కొద్దీ మనిషి తన అస్తిత్వం నుంచి పరిసరాల్ని చూడడం మొదలైంది.







Principal
J.K.Govt. College for Women (A)
NELLORE.

పదంతో సూచించడం జరుగుతోంది.

'శైత్యంహియత్సాప్రకృతిర్జలస్య' (రఘువంశం 5-51)

ఈ చరాచర ప్రపంచాన్ని నడిపించే మౌలికమైన, సహజమైన శక్తి అనే అర్థంలో కూడా ప్రకృతి అనే పదాన్ని కవులు వాడారు. కాళిదాసు 'అభిజ్ఞాన శాకుంతలం' నాందీ శ్లోకంలో ఈ విధంగా కన్పిస్తుంది.

"యామాహుస్సర్వభూత ప్రకృతిరితి
యాయాప్రాణిన ప్రాణః వస్తః"

ఒక వస్తువుకి కాని, మనిషికి కాని ఉండే ప్రత్యేక గుణం, మానసిక స్థితి అనే అర్థంలో కూడా ప్రకృతి అన్న పదాన్ని సంస్కృత కవులు వాడారు.

కామార్తాహి ప్రకృతి కృపణా శ్చేతనాచేతనేషు ( మేఘసందేశము 1-5)

ప్రకృతి అంటే ప్రజలు అన్న అర్థంలోనూ కనిపిస్తుంది. అభిజ్ఞాన శాకుంతలం భరత వాక్యంలోని "ప్రవర్తతం ప్రకృతి హితయ పార్థివః" అన్న వాక్యంలో ప్రకృతి అన్నపదం ప్రజలు అన్న అర్థంలో ఉంది. ప్రకృతిని దేవతగా, మాతగా చైతన్యంగా భావించడం అనేక సాహిత్యాలలో కన్పిస్తుంది. ప్రపంచ సాహిత్యంలో.. తత్త్వశాస్త్రాలలో, మానవజాతి చారిత్రిక పరిణామ క్రమంలో ప్రకృతిని అనేక రూపాలలో దర్శించటం, భావించడం కన్పిస్తుంది.

మానవజాతి ఒక సంఘంగా సమాజంగా ఏర్పడే ముందు ఆదిమ స్థితిలో ప్రకృతిని ఒక అద్భుత శక్తిగా చూడడం జరిగింది. అనంతర కాలంలో ప్రకృతిని మౌలిక శక్తి అని కొందరు భావిస్తే వినాశకరశక్తిగా కొందరు, వైపరీత్యాలకు కారణంగా కొందరు, సర్వసంప్రదాయినిగా మరికొందరు భావించారు. మానవ సమాజంతో పోల్చినపుడు స్వచ్ఛమైన, సహజమైన స్వభావం కలిగిందిగా మరికొందరు ప్రకృతిని భావించారు. ప్రకృతిని సర్వసృష్టికి మూలకారణంగా కొన్ని తత్త్వశాస్త్రాలు పేర్కొన్నాయి. భౌతిక ప్రపంచమే ప్రకృతి అని కొన్ని శాస్త్రాలు భావించాయి. సాంఖ్య శాస్త్రము ప్రకృతి అంటే పదార్థం, పురుష అంటే చైతన్యమని చెప్తుంది.

అనంతర కాలంలో సృష్టికి కారణమైన ప్రకృతి వైజ్ఞానిక పరిశీలనలకు సామాగ్రిగా మారింది. నాగరికత అత్యున్నత స్థితిని పొందిన వివిధ చారిత్రక దశలలో ప్రకృతికి - నాగరికతకు మధ్య ఘర్షణ ఆ కాలపు ప్రధాన సాహిత్యంలో కనిపిస్తుంది. మనుష్య నిర్మితమైన కృత్రిమ నాగరికతకు, ప్రకృతికి మధ్య ఉండే ఘర్షణ వస్తువుగా సంస్కృతంలో కావ్యాలు, నాటకాలు వచ్చాయి. మనిషి తన చుట్టూ ఉండే పరిసరాలకు సంబంధించిన చైతన్యం, జ్ఞానం వల్ల తనను తాను ప్రకృతి నుంచి భిన్నంగా భావించడం అభివృద్ధి చెందుతున్న నాగరికతా ఫలితాలలో ప్రధానమైన అంశం. ఉత్పత్తి క్రమంలో ఈ ప్రకృతిని సామాగ్రిగా, కర్మగా భావించిన మనిషి తనకు తాను కర్తగా రూపొందాడు. కర్తగా మనిషికి, వస్తువుగా ప్రకృతికి మధ్య ఉండే ఘర్షణే ప్రకృతికి నాగరికతకి ఉండే ఘర్షణ. ఈ





Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

ఘర్షణ తీవ్రతరమైనపుడు సంవేదన శీలురైన కవులు ప్రకృతితో తాదాత్మ్యాన్ని, ఐక్యతను సాహిత్యం ద్వారా ప్రతిపాదించారు. ఈ ఘర్షణ, ఐక్యతల క్రమమే కళలు, సాహిత్యం మొదలైన వాటిల్లో కనిపించే ప్రధాన సూత్రం.

## ప్రకృతి - సాహిత్యం:

అడవి, ఆశ్రమం మొదలైన వాటిని స్వభావసిద్ధమైన జీవన విధానానికి, ఆదర్శానికి ఆధారాలుగా దర్శించడం మధ్య యుగ సాహిత్యంలో కనిపిస్తుంది. గ్రామీణ వాతావరణాన్ని సహజసిద్ధమైన జీవితానికి చిహ్నంగా కవులు దర్శించారు. అడవి, ఆశ్రమం, గ్రామం కలుషితం కాని ప్రకృతితో కలిసిపోయే జీవన విధానానికి ప్రతీకగా కవులు భావించారు. ప్రకృతిలో ఉండే అనుకూల, ప్రతికూలశక్తులు, ప్రకృతి పదార్థాలలో ఉండే అనేక రకాలైన గుణాలు వైవిధ్యపూరితమైన మానవ స్వభావానికి, దుఃఖానికి, సుఖానికి ఉపమానాలయ్యాయి. ఈ కారణంగానే ప్రకృతి శక్తులను మానవీకరించడం జరిగింది. ఈ మానవీకరణ విధానాలు చారిత్రక కాలం నాటి నుంచి ఆధునిక కాలం వరకు సాహిత్యంలో కన్పిస్తున్నాయి.

ప్రాచీన సాహిత్యంలో మనిషిని ప్రకృతికి భిన్నంగా కాక అందులో భాగంగానే చూడడం కనిపిస్తుంది. భారతదేశానికి సంబంధించి వేదసాహిత్యంలో ఈ లక్షణం ప్రధానంగా కన్పిస్తుంది. ఈ భూమి సర్వప్రాణులకు ఆధారం.

'పక్షులు ఈ భూమి నుంచే ఆకాశానికి స్వేచ్ఛగా ఎగురుతాయి. సర్వవృక్షజాతులు ఈ భూమిపైనే ఉద్భవిస్తాయి. గాలి ఈ భూమి ఆధారంగానే వీస్తుంది. దానికనుగుణంగానే అగ్ని శిఖలు తిరుగాడుతాయి.' (అధర్వ. 12-1-51) అని అధర్వ వేదం వర్ణిస్తోంది.

ఈ భూమిపైనే మనుషులు గానం చేస్తారు, నృత్యం చేస్తారు. యుద్ధాలు చేస్తారు. దుందుభులు ఇక్కడే ధ్వనిస్తాయి. (అధర్వ. 12-1-41) అని వేదాలు వర్ణించాయి. భూమిని మాతగా మనిషి తనను తాను ఈ భూమికి పుత్రుడిగా వర్ణించడం వేదాలలో చూడవచ్చు.

మాతాభూమిః పుత్రోహం పృథివ్యాః (అధర్వ వేదం. 12-1-12)

"భూమి ఒక పాత్ర. ఆకాశం దాని మూత. ఋతువులు పాచకులు. సమస్త సృష్టి మానవ అనుభవం కోసం పరిపక్వమౌతున్న అన్నం." (అధర్వణ వేదం 11.3.11) అన్న వాక్యాలు పరిసరాలకు మనిషికి ఉన్న అభిన్నతను తెలియజేస్తాయి.

క్రీ.శ. తొలి శతాబ్దాల కాలంలో, సామ్రాజ్యాలు వర్ధిల్లిన కాలంలో నాగరికత అత్యున్నత స్థానాన్ని పొందిందని చారిత్రికులు భావిస్తారు. ఈ కాలంలోనే కాళిదాసాది కవులు వెలిశారు. ఒకవైపు నాగరిక ప్రపంచం, మరోవైపు ప్రకృతి సిద్ధమైన జీవితానికి ఆశ్రమాలు నిలయంగా కవులు వర్ణించారు. చిత్రించారు. మహాభారతంలో ఒక సాధారణమైన కథగా ఉన్న శకుంతలా, దుష్యంతుల వృత్తాంతాన్ని సమకాలంలోనే మానవచైతన్యానికి ప్రాతినిధ్యం వహించే విధంగా



Principal
D.K.Govt. College for Women (A)
NELLORE



శాకుంతల నాటకాన్ని కాళిదాసు రచించాడు. అడవి, ఆశ్రమం, అమాయకత్వానికి, స్నిగ్ధతకు ప్రతిరూపమైన శకుంతల, చెలులు, ఆశ్రమవాసులు, ప్రకృతికి ప్రాతినిధ్యం వహిస్తారు. దుష్యంతుడు, వెంట వచ్చిన పరిజనం, వేట, ఇవి నాగరికతా పరిణామాలు. ఈ రెండు జీవితాల మధ్యన ప్రధాన సంఘర్షణ శాకుంతలంలోని మూలతత్వం. శాకుంతలంలోని ఐదవ అంకంలో దుష్యంతుడు, శార్ఙ్గరవుల మధ్య సంవాదం నగర జీవితాన్ని ఎదుర్కొన్నప్పుడు శార్ఙ్గరవుడికి కలిగిన స్పందనలు కూడా ఈ ఘర్షణనే సూచిస్తాయి. శకుంతల సహచరులలో లతలు, వృక్షాలు, ఆశ్రమ మృగాలు కనిపిస్తాయి. శకురితలకు సంబంధించిన అవయవాలను అనేక ప్రకృతి పదార్థాలతో కాళిదాసు పోలుస్తాడు. కాలక్రమంలో శరీరానికి, శరీర భాగాలకే కాక మానవస్వభావాలకు, అనుభవాలకు కూడా ప్రకృతి నుంచి ఉపమానాలను కవులు స్వీకరించారు. ఈ రూపంలో ప్రకృతికి నాగిరకతకు మధ్య ఘర్షణలోంచి సాహిత్య నిర్మాణానికి, అభివ్యక్తులకు సంబంధించిన అనేక అంశాలు పరిణామం చెందాయి.

మధ్యయుగ జీవితం నుంచి ఆధునిక జీవితంలోకి పరిణామం చెందుతున్న క్రమంలో వచ్చిన కవిత్వంలో ప్రకృతికి, నాగరికతకు మధ్య ఉన్న సంఘర్షణను చిత్రించే సాహిత్యం వచ్చింది. ఈ ఘర్షణలోంచి ఐక్యతను సాధించాలనే ఆకాంక్ష కాల్పనిక వాదకవిత్వంలో ఎక్కువగా కన్పిస్తుంది. కాల్పనిక వాదం భూమికగా వచ్చిన భావకవిత్వంలోనే కాక, చలం వంటి సామాజిక స్పృహగల రచయితల కల్పనా సాహిత్యంలో కూడా కృత్రిమమైన నాగరిక స్వభావాన్ని వీడి సహజ స్వభావ సిద్ధమైన అకలుషితమైన ప్రకృతిలో భాగంగా ప్రకృతిలాగా మనిషి జీవించాలనే చైతన్యం ప్రధానంగా కనిపిస్తుంది. ఆ తరువాత వచ్చిన ఆధునిక తెలుగు సాహిత్య ఉద్యమాలలో, ఆ ఉద్యమాలకు సంబంధించిన కవిత్వంలో అనుభవాలకు, అనుభూతులకు ప్రకృతి స్వభావాన్ని ప్రతీకలుగా, ఉపమానాలుగా కవులు స్వీకరించారు. ఆధునిక జీవితం సంక్లిష్టమైనది. వైవిధ్యపూరితమైనది. దీని కారణంగా మానవ అనుభవాలు కూడా సంక్లిష్టమూ, వైవిధ్యపూరితమూ అయి ఉండడం సహజం. ఈ వైవిధ్యాన్ని కూడా ప్రకృతికి సంబంధించిన ఉపమానాల ద్వారా కవులు అభివ్యక్తీకరించారు.

## ప్రకృతి వర్ణనలు:

ప్రకృతిలోని పర్వతాలు, నదులు, సూర్యుడు, చంద్రుడు, భూమి, అగ్ని, వాయువు, అడవి, మైదానం. సముద్రం మొదలైన వన్నీ కవుల కవిత్వంలో స్థూలంగా ఈ విధంగా మనకి కనిపిస్తాయి.

### పర్వతాలు:

పర్వతాలు నదుల జన్మస్థానమనీ, ఔషధాలకు నిలయమనీ, గైరికాది ధాతువులకు పుట్టుక స్థానమనీ వేదకారులు వర్ణించారు. వేదాలలో, మహాభారతంలో మేరు పర్వత వర్ణన ఉంది. ఈ మేరు పర్వతాన్ని మామూలు పర్వతంగా కాక బంగారు కొండగా భావించి అక్కడ దేవతలుంటారనే విశ్వాసంతో మహత్తర దేవ భూమిగా వర్ణించడం మహాభారతంలో కనిపిస్తుంది.



Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

రామాయణంలో ఎక్కువగా కనిపించేది చిత్రకూటపర్వతం. వానరులు సీతను వెదకడానికి నలుదిశలకు వెళ్ళాలని సుగ్రీవుడాజ్ఞాపిస్తూ చెప్పిన పర్వతనామాలు సుమారు నలభై. పర్వతాలలో వృక్షాలు. ధాతువులు, పక్షులు. వానరాలు, ఎలుగుబంట్లు, క్రూరమృగాలు, కిన్నెర విద్యాధరాదులు, ఔషధాదులు ఉన్న ట్లుగా రామాయణాది గ్రంథాలలో వర్ణితం. హిమాలయాలను దైవనివాసంగా పురాణగాధలు వర్ణించాయి. ప్రాచీన సాహిత్యంలో పర్వతానికి 'పర్వత రాజు'గా పురుషత్వం ఆపాదించడం కనిపిస్తుంది. 'హిమవంతుడు' అని హిమాలయాలను పర్వత రాజుగా ప్రాచీన కవులు వర్ణించారు. 'వసు చరిత్ర'లో 'కోలాహలుడు'గా పేర్కొన్నది కోలాహల పర్వతాన్నే. అష్టాదశ వర్ణనలలో పర్వత వర్ణన కూడా ఒకటి కనుక ప్రాచీన కవులు విరివిగా పర్వత వర్ణనలు చేశారు. సాధారణ రూపంలో పర్వతాలు ఎత్తుగా వృక్షాలతో సెలయేళ్ళతో, జంతు జాలాలతో కూడి ఉంటాయి. పర్వతాలు ఉన్నతమైనవి కనుక స్త్రీల వక్షోజాలతో కవులు పోల్చడం కన్పిస్తుంది. పర్వతాలు ఎత్తుగా వుంటాయి కనుక ఔన్నత్యానికి ప్రతీకగా కూడా కవులు భావించారు. పర్వతాలు బరువైనవి కాబట్టి మోయలేనంత బరువును పర్వతంతో పోల్చడం సర్వసాధారణం. మనసులోని భారాన్ని కొండంత భారమని పర్వతంతో పోల్చడం జన వ్యవహారంలో కూడా కన్పిస్తుంది.

**నదులు :**

వేదాలలో నదుల వర్ణన ఉంది. ఋగ్వేదంలో సింధు, సరస్వతీ నదుల వర్ణన ఎక్కువగా కన్పిస్తుంది. అష్టాదశ వర్ణనలలో నదీ నదాల వర్ణన కూడా ఒకటి. ప్రాచీన కావ్యాలన్నిటిలోనూ నదీ వర్ణన కన్పిస్తుంది. నదిని స్త్రీగా, సముద్రాన్ని పురుషుడిగా భావించి నదులు సముద్రంలో కలవడాన్ని స్త్రీ, పురుష సంగమంగా కవులు తమ కావ్యాలలో వర్ణించారు. నది ప్రవాహ గుణం కలిగి ఉంటుంది. కనుక చలన స్వరూపం కలిగిన వాటిని నదితో పోల్చడం పరిపాటి. ఉదాహరణకు కాలాన్ని నదితో పోలుస్తారు. ఆధునిక కవిత్వంలో ఎక్కువ మంది కవులు విప్లవాన్ని సముద్రంతో పోల్చారు. కానీ కొంతమంది సముద్రం ప్రవహించదు. స్థిరమైనది. మార్పులేనిది. విప్లవం అంటే నిత్యచైతన్యంతో సజీవంగా సాగే దీర్ఘకాలిక పోరాటం. కనుక విప్లవం స్థిరంగా ఏ మార్పులేని సముద్రంలా ఉండేది కాదని భావించి నదిని కొందరు కవులు విప్లవోద్యమానికి ప్రతీకగా గ్రహించారు.

నదులు కొండల్లో పుడతాయి. కనుక కవులు పర్వతాలను నదుల జన్మస్థానంగా వర్ణించారు. ప్రాచీన కావ్యాలలో కవులు నదికి దైవత్వాన్ని, స్త్రీత్వాన్ని ఆరోపించడం కన్పిస్తుంది. ఉదాహరణకు 'వసు చరిత్ర'లో నదికి 'శుక్తిమతి' అని స్త్రీత్వాన్ని ఆరోపించడం కన్పిస్తుంది. 'కిన్నెరసాని' పాటల్లో కిన్నెరసాని అనే వాగుకి స్త్రీత్వాన్ని ఆరోపించడం ఆధునిక కవిత్వంలోనూ కన్పిస్తుంది. ప్రాచీన సాహిత్యం గురించి ఆధునిక సాహిత్యం వరకు కవులు నదికి స్త్రీత్వాన్నే ఆపాదించారు. భూమిపై

Principal
J.K.Govt. College for Women (A)
NELLORE.



ప్రవహించే నదులన్నింటికీ గంగ అనే సామాన్య సంకేతం ఉంది. గంగాదేవి అని దేవతగా ఉపాసించడం కూడా కన్పిస్తుంది. ఈ గంగ ఈశ్వరుని భార్య అని అతని తలపై వుంటుందనే ఊహ కూడా పురాణ ప్రసిద్ధం. పద్మాలు, హంసలు నదులలో ఉన్నట్టుగా వర్ణించడం కవిసమయం. కావ్యాలలో ప్రబంధాలలో నది స్త్రీ రూపంలో నాయికగానే దర్శనమిస్తుంది.

### సూర్యుడు:

సూర్యుడు భూమికి అతి దగ్గరలో ఉన్న మండుతున్న అగ్నిగోళమని ఆధునిక కాలంలో సైన్సు ఋజువు చేసినా నేటికీ భారతీయ సంప్రదాయంలో సూర్యుని దైవంగానే ఉపాసిస్తారు. 'సూర్యుడు' అని సూర్యుడికి పురుషత్వాన్ని ఆపాదించడం ప్రాచీనకాలం నుంచి ఉంది. సూర్య గ్రహణానికి రాహుకేతువులనే రాక్షసుల కథను పురాణ గాథలు చెప్తున్నాయి. సూర్యుని సవిత్ర రూపంగా ఋషులు వర్ణించారు. అది గాయత్రి ఛందంలో వుండటం వలన దానికి గాయత్రి అని పేరు. సంధ్యోపాసనలో ఈ గాయత్రి లేక సావిత్రి మంత్రాన్ని జపిస్తారు. సూర్యోపాసన వలన చర్మరోగాలు నశిస్తాయనే భావం ఋగ్వేద కాలం నుంచి ఉంది. భూమి తిరగడం వలన రాత్రింబవళ్ళు కలుగుతున్నాయని ఈనాటి భావన కాని ప్రాచీన కాలంలో సూర్యుడే భూమి చుట్టూ తిరుగుతూ రేపగళ్ళు కలిగిస్తున్నాడనే భావన ఉండేది. ప్రకృతి శక్తిగా సూర్యుని వేదకారులు ప్రశంసించారు. సూర్యోదయ, సూర్యాస్తమయాలను మనోహరంగా కవులు వర్ణించారు. సూర్యుడస్తమించేటప్పటి సంధ్యావర్ణన కవిత్వంలో అధికంగా కన్పిస్తుంది. పద్మాలు సూర్యుడు రావడంతో విచ్చుకుంటాయి కనుక సూర్యుని పద్మబాంధవుడిగా కవులు వర్ణించారు.

ఆధునిక కాలంలో సూర్యుని కవులు విప్లవానికి ప్రతీకగా కూడా గ్రహించారు. సూర్యుడు లోకానికి వెలుగునిస్తాడు కనుక ప్రజల జీవితాలలో వెలుగు నింపిన వారిని సూర్యునితో పోల్చడం సాహిత్యంలో కనిపిస్తుంది. (ఉదా: జాతీయోద్యమ సంబంధిత సాహిత్యంలో మహాత్మాగాంధీని సూర్యునితో పోల్చడం మొదలైనవి.) వేడిగా ఉండటం సూర్యకిరణాల గుణం కనుక వాడిగా వేడిగా తీక్షణంగా ఉన్న చూపులను సూర్యకిరణాలతో పోల్చడం కూడా కవుల కల్పనలలో కన్పిస్తుంది. రాబోయే వెలుగుని సూచించడానికి సూర్యోదయాన్ని, చీకటిని సంకేతించడానికి సూర్యాస్తమయాన్ని వర్ణించడం కూడా సాహిత్యంలో కనిపిస్తుంది.

### చంద్రుడు:

చంద్రుడు ద్యుస్థాన దేవత. ఔషధీ నాథుడు అని వేదాలలో వర్ణితం. దుస్థాన దేవతగా వేదాలలో వర్ణించబడిన చంద్రుడు రామాయణంలో మధుర శృంగార దేవతగా దర్శనమిస్తాడు. ప్రాచీనులు చంద్రునికి పురుషత్వాన్ని దైవత్వాన్ని ఆరోపించారు. మేరు పర్వతం చుట్టూ సూర్య, చంద్ర, నక్షత్రాలు తిరుగుతున్నాయనే వర్ణన ఋగ్వేదంలో కన్పిస్తుంది. ప్రాచీనులు చంద్రోదయాది వర్ణనలను వసంత ఋతువులోనే చేసేవారు. చంద్ర దర్శనం మత్తెక్కించగల శక్తి కలది కనుక



Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

శృంగారపరమైన వర్ణనలన్నిందిలో ప్రాచీన కావ్యాల్లో చంద్రుని వర్ణన కన్పిస్తుంది. శృంగార రసానికి చంద్రుడు, చంద్రికలు ఉద్దీపన విభావాలు. అష్టాదశ వర్ణనలలో చంద్రవర్ణన కూడా ఒకటి. చంద్రుని పురస్కరించుకొనే ఉపాలంభనా సాహిత్యం పుట్టింది. వ్యాజ స్తుతి, వ్యాజనింద, తీవ్ర విరహంలో చంద్రుని దూషించడం మొదలైనవి.

దేవదానవులు సముద్రాన్ని మథించినప్పుడు చంద్రుడు పుట్టాడని, చంద్రుడు సముద్ర పుత్రుడని పురాణ గాథలు చెప్తున్నాయి. శివుడు తలపైన చంద్రుని ధరిస్తాడనే పురాణ కథ ప్రసిద్ధం. పల్లదాన్ని, ఆహ్లాదాన్ని మైమరుపును కలిగించే వెన్నెలనివ్వడం చంద్రుని గుణం కనుక ఆహ్లాదపరమైన భావాలు సూచించడానికి చంద్రుని వర్ణించడం సాహిత్యంలో కనిపిస్తుంది. చంద్రుని వృద్ధి క్షయాల వలన సముద్రంలో ఆటుపోటులు మనుషుల్లో మానసిక పరమైన సమస్యలు తలెత్తుతాయి. కనుక వాటిని చెప్పేటప్పుడు చంద్రుని ప్రస్తావన కావ్యాలలో కన్పిస్తుంది. గాఢాంధకారాన్ని సూచించడానికి చంద్రుడు లేని అమావాస్యను అనంతమైన ఆహ్లాదాన్ని సూచించడానికి పూర్ణచంద్రుడు వున్న పౌర్ణమిని అలంకారంగా కవులు ఉపయోగించారు. చంద్రుడు వస్తే కలువలు వికసిస్తాయి కనుక చంద్రుని 'కలువలరేడు'గా కవులు వర్ణించారు. ముఖ సౌందర్యాన్ని చంద్ర బింబంతో పోల్చడం కవిత్వంలో కన్పిస్తుంది. కళంక సహితమైన వాటికి ఉపమానంగా చంద్రబింబంలోని కళంకాన్ని కూడా కవులు వర్ణించారు. పదహారు కళలు గలవానిగా చంద్రుని కవులు కావ్యాలలో వర్ణించడం మనకు కన్పిస్తుంది.

**భూమి:**

పంచభూతాల్లో ఒకటైన భూమివలనే ఆహారం లభిస్తుందని ప్రాచీనులు భావించి భూమిని భూదేవతగా స్తుతించారు. వృక్ష జంతు జాలాలు అనేకం భూమి మీద పుడుతూ గిడుతూ ఉన్నా భూమి స్థిరం గనుక భూమిని సహనానికి, శాంతికి, ఓర్పుకి ఉపమానంగా భావించి కవులు తమ కావ్యాలలో వర్ణించారు. భూమి అనంతం, విశాలం, గుండ్రం కనుక ఆ భావాన్ని చెప్పటానికి కవులు భూమిని సంకేతంగా గ్రహించారు. భూమి లేనిదే ఏమీ లేవు కనుక (నదులు, సముద్రాలు, పర్వతాలు, మొదలైనవి) భూమినే సర్వస్వంగా భావించి కవులు వర్ణించారు.

**అగ్ని:**

ఆహారాన్ని కాల్చుకొని తినడానికి, వండటానికి సహాయ పడిన ప్రకృతి శక్తి అగ్ని. కనుక దీనికి మూర్తిమత్వం కల్పించి దైవత్వాన్ని ఆరోపించి ఋషులు కీర్తించారు. ఋగ్వేదంలో మొదట వర్ణించబడిన ప్రకృతి శక్తి అగ్ని. అగ్నిని సర్వవ్యాప్తిగా కవులు వర్ణించారు. అగ్నికి అన్నిటినీ దహించివేయగల సామర్థ్యం ఉంది కనుక దావానల రూపంలో బడబాగ్ని రూపంలో అగ్ని ప్రసక్తి వస్తుంది. నాశనం చేయడం గాలితో కలిసి విజృంభించడం, చిన్నగా వున్నప్పుడు వెలుగును వెచ్చదనాన్ని ఇవ్వడం, దావానలంగా వ్యాపించడం అగ్ని గుణాలు కనుక ఈ భావాలను

Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

ఘర్షణ తీవ్రతరమైనపుడు సంవేదన శీలురైన కవులు ప్రకృతితో తాదాత్మ్యాన్ని, ఐక్యతను సాహిత్యం ద్వారా ప్రతిపాదించారు. ఈ ఘర్షణ, ఐక్యతల క్రమమే కళలు, సాహిత్యం మొదలైన వాటిల్లో కనిపించే ప్రధాన సూత్రం.

## ప్రకృతి - సాహిత్యం:

అడవి, ఆశ్రమం మొదలైన వాటిని స్వభావసిద్ధమైన జీవన విధానానికి, ఆదర్శానికి ఆధారాలుగా దర్శించడం మధ్య యుగ సాహిత్యంలో కనిపిస్తుంది. గ్రామీణ వాతావరణాన్ని సహజసిద్ధమైన జీవితానికి చిహ్నంగా కవులు దర్శించారు. అడవి, ఆశ్రమం, గ్రామం కలుషితం కాని ప్రకృతితో కలిసిపోయే జీవన విధానానికి ప్రతీకగా కవులు భావించారు. ప్రకృతిలో ఉండే అనుకూల, ప్రతికూలశక్తులు, ప్రకృతి పదార్థాలలో ఉండే అనేక రకాలైన గుణాలు వైవిధ్యపూరితమైన మానవ స్వభావానికి, దుఃఖానికి, సుఖానికి ఉపమానాలయ్యాయి. ఈ కారణంగానే ప్రకృతి శక్తులను మానవీకరించడం జరిగింది. ఈ మానవీకరణ విధానాలు చారిత్రక కాలం నాటి నుంచి ఆధునిక కాలం వరకు సాహిత్యంలో కన్పిస్తున్నాయి.

ప్రాచీన సాహిత్యంలో మనిషిని ప్రకృతికి భిన్నంగా కాక అందులో భాగంగానే చూడడం కనిపిస్తుంది. భారతదేశానికి సంబంధించి వేదసాహిత్యంలో ఈ లక్షణం ప్రధానంగా కన్పిస్తుంది. ఈ భూమి సర్వప్రాణులకు ఆధారం.

'పక్షులు ఈ భూమి నుంచే ఆకాశానికి స్వేచ్ఛగా ఎగురుతాయి. సర్వవృక్షజాతులు ఈ భూమిపైనే ఉద్భవిస్తాయి. గాలి ఈ భూమి ఆధారంగానే వీస్తుంది. దానికనుగుణంగానే అగ్ని శిఖలు తిరుగాడుతాయి.' (అధర్వ. 12-1-51) అని అధర్వ వేదం వర్ణిస్తోంది.

ఈ భూమిపైనే మనుషులు గానం చేస్తారు, నృత్యం చేస్తారు. యుద్ధాలు చేస్తారు. దుందుభులు ఇక్కడే ధ్వనిస్తాయి. (అధర్వ. 12-1-41) అని వేదాలు వర్ణించాయి. భూమిని మాతగా మనిషి తనను తాను ఈ భూమికి పుత్రుడిగా వర్ణించడం వేదాలలో చూడవచ్చు.

మాతాభూమిః పుత్రోహం పృధివ్యాః (అధర్వ వేదం. 12-1-12)

"భూమి ఒక పాత్ర. ఆకాశం దాని మూత. ఋతువులు పాచకులు. సమస్త సృష్టి మానవ అనుభవం కోసం పరిపక్వమౌతున్న అన్నం." (అధర్వణ వేదం 11.3.11) అన్న వాక్యాలు పరిసరాలకు మనిషికి ఉన్న అభిన్నతను తెలియజేస్తాయి.

క్రీ.శ. తొలి శతాబ్దాల కాలంలో, సామ్రాజ్యాలు వర్ధిల్లిన కాలంలో నాగరికత అత్యున్నత స్థానాన్ని పొందిందని చారిత్రికులు భావిస్తారు. ఈ కాలంలోనే కాళిదాసాది కవులు వెలిశారు. ఒకవైపు నాగరిక ప్రపంచం, మరోవైపు ప్రకృతి సిద్ధమైన జీవితానికి ఆశ్రమాలు నిలయంగా కవులు వర్ణించారు. చిత్రించారు. మహాభారతంలో ఒక సాధారణమైన కథగా ఉన్న శకుంతలా, దుష్యంతుల వృత్తాంతాన్ని సమకాలంలోనే మానవచైతన్యానికి ప్రాతినిధ్యం వహించే విధంగా



Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.

ఉండవలెనని విన్నకోట పెద్దన 'కావ్యాలంకార చూడామణి'లో పేర్కొన్నాడు. సముద్రాన్ని గురించిన ప్రశంస ఋగ్వేదంలో కూడా ఉంది. సముద్రాన్ని ప్రాచీనులు దైవశక్తిగా ఉపాసించారు. స్త్రీ పురుష సంగమాన్ని నదీ సముద్ర సంగమంగా కవులు వర్ణించారు. ద్వీపాలు, రత్నాలు, ముత్యాలు, బడబాగ్ని, జలచరాలు, అలలు, కెరటాలు సముద్రంలో ఉన్నట్టుగా కవులు వర్ణించారు. నదులు సముద్రంలో కలవడం, చంద్రుని వలన సముద్రంలో కలిగిన ఆటుపోట్లు మొదలైనవన్నీ సముద్ర వర్ణనలలో భాగమే. సముద్రం నీలిరంగులో ఉంటుంది. విశాలమైనది, అంచూ దరి లేనిదీ కనుక జీవితానికీ, గంభీరమైనది కనుక గంభీర స్వభావానికీ, దాటడానికి కష్టమైనది కనుక సంసారానికీ, సముద్రపు నీరు ఉప్పగా ఉంటుంది కనుక కన్నీటికీ ఉపమానంగా, ప్రతీకగా కవులు ప్రయోగించారు. దుఃఖం, అశాంతి, బాధ, ఆనందం మొదలైన వాటికి కూడా సముద్రం ఉపమానంగా తెలుగు కవిత్వంలో కన్పిస్తుంది. ప్రాచీన సాహిత్యంలో సముద్రానికి పురుషత్వాన్ని మాత్రమే కవులు ఆరోపిస్తే ఆధునిక సాహిత్యంలో సముద్రానికి స్త్రీత్వాన్ని కూడా కవులు ఆరోపించారు. విప్లవ సాహిత్యంలో సముద్రాన్ని ఎక్కువగా జనసందోహానికి, విప్లవానికి ప్రతీకగా వాడటం కన్పిస్తుంది. ప్రకృతి వర్ణనలలో సముద్రం ఒకటి మాత్రమే కాక ముఖ్యమైనది కూడా.

ఈ విధంగా ప్రకృతి శక్తులను మానవ జీవితంలోని వివిధ దశలకు ప్రతీకగా అలంకారంగా, భావ చిత్రంగా గ్రహించడం ప్రాచీన సాహిత్యం నుంచి ఆధునిక సాహిత్యం వరకు నిరంతరాయంగా కన్పిస్తూనే ఉంది. ప్రకృతి శక్తులను మానవీకరించే క్రమంలో కవికి కన్పించే ప్రకృతి మానవుల అభిన్నత్వం, సాహిత్యంలో అనేక రూపాలతో అనేక ఉపమానాలతో సర్వత్రా వ్యక్తమౌతూనే ఉంది.

Principal
D.K.Govt. College for Women (A)
NELLORE.